## బొజ్జి గుప్పకి పర్యాటక అతిథులు రాబోతున్నారు



3

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
గురువారం 09 జనవరి 2025
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

- స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తి
- త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ ల ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా ప్రగతిని బుధవారం ఉదయం %ూతీఝయిఎష్ట్రుఝఅ% లో మంత్రులు సీతక్క, కొండ సురేఖలతో కలిసి డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అందుకుగాను అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటులోకి తెస్తున్నాం. పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని ఆదేశించారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న భూమిని గుర్తించండి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాట్లు లో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ %తీవఎఎశీ% ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, మిగతా 2లో..

# అక్రమ కేసులకు, అరెస్టులకు భయపడం

- లాఠీలు, తూటాలు, జైళ్లు కొత్తకాదు..
- అలా భయపడితే తెలంగాణ సాధించేవాళ్లం కాదు
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు ఫైర్
- రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని జోస్యం
- ఘనంగా ప్రజా నాయకుడు కందాళ బర్త్ డే వేడుక
- వందలాదిగా తరలివచ్చిన కందాళ అభిమానులు

3



## కోట్లాది మంది జీవితాలతో ముడిపడిన శాఖలు

# గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమం



- ప్రీ బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క

2

## రైతుల అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేయాలి



- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రతి వ్యవసాయ క్లస్టర్ పరిధిలో 25 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు
- రైతు బీమా క్లెయిమ్ లు సకాలంలో పూర్తి చేయాలి
- ఎరువుల కొరత ఎక్కడ రాకుండా చర్యలు తీసుకోవాలి
- అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

5

# అక్రమ కేసులకు, అరెస్టులకు భయపడం



- లాఠీలు, తూటాలు, జైళ్లు కొత్తకాదు..
- అలా భయపడితే తెలంగాణ సాధించేవాళ్లం కాదు
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు ఫైర్
- రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని జోస్యం
- ఘనంగా ప్రజా నాయకుడు కందాళ బర్త్ డే వేడుక
- వందలాదిగా తరలివచ్చిన కందాళ అభిమానులు





**వనం నాగయ్య, కెరటం న్యూస్**

అక్రమ కేసులకు అరెస్టులకు భయపడేది లేదు... లాఠీలు తూటాలకు భయపడం.. తప్పుడు కేసులు బీఆర్ఎస్ పార్టీ నాయకులకు కొత్తవి కాదు.. అలా భయపడితే తెలంగాణ రాష్ట్రం సాధించే వాళ్ళమే కాదు... బీఆర్ఎస్ నేత కేటీఆర్ పై తప్పుడు కేసులు పెట్టినంత మాత్రాన అవి నిజం కావు. న్యాయస్థానంలో న్యాయంగా పోరాడుతామని బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు శాసనమండలి సభ్యులు తాత మధుసూదన్, బీఆర్ఎస్ సీనియర్ మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య స్పష్టం చేశారు. తప్పుడు కేసులకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భయపడరు ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తిస్తే చాలు అని వారు ఎద్దేవా చేశారు. పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని తలసేమియా వ్యాధి బాధితుల కోసం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు మరియు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "ఖమ్మం జిల్లాలోని మండల నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి తల సేమియాతో బాధపడుతున్న చిన్నారులకు రక్తదానం చేయాలనే ఆలచన మంచిదని, ఆ ఆలోచన చేసి శిబిరాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులకు ధన్యవాదాలు తెలియచేశారు. మనసున్న మారాజు కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. జైళ్ళకు కానీ కేసులకు భయపడే పార్టీ కాదని, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కేసులకు, లాఠీలకు, తూటాలకు భయపడి ఉంటే తెలంగాణ రాష్ట్రం వచ్చేది కాదని, ఉద్యమంతోనే తెలంగాణ రాష్ట్రం తీసుకొచ్చామని, తెలంగాణ తీసుకొచ్చిన పార్టీగా బీఆర్ఎస్ పార్టీ ఉందన్నారు. రాబోవు రోజులలో కందాల ఉపేందర్ రెడ్డి ని మరలా శాసనసభ్యులుగా ప్రజలు ఆశీర్వదిస్తారని వారు పేర్కొంటూ, జిల్లా పార్టీ తరపున కందాల ఉపేందర్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు"





ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, ఉన్నం బ్రహ్మయ్య, భాషబోయిన వీరన్న, వేముల వీరయ్య, మాజీ జెడ్పిటిసి వర ప్రసాద్, మాజీ డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, మరియు నాయకులు ఆసిఫ్ పాషా, మరికంటి రేణు బాబు, జానకి రాములు, సంజీవరెడ్డి, కృష్ణారావు, లక్ష్మణ్, బాలు మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

# బొజ్జి గుప్పకి పర్యాటక అతిథులు రాబోతున్నారు

- వారికి గ్రామస్తులు గిరిజన సంప్రదాయాలతో ఆహ్వానం పలకాలి
- భద్రాద్రి కలెక్టర్ జితేష్ వి.పాటిల్
- బొజ్జిగుప్పలో ఆదివాసి గిరిజన వంటకాలు పరిశీలన





**దుమ్ముగూడెం కెరటం న్యూస్ ప్రతినిధి**

ముక్కోటి ఉత్సవాలను పురస్కరించుకొని భద్రాచలం పర్ణశాలకి వచ్చే భక్తులు పర్యాటకులు పర్యాటక ప్రాంతంగా గుర్తించిన బొజ్జిగుప్పను పర్యాటకులు సందర్శించడానికి వస్తున్నారని వారిని గ్రామస్తులు ఇంటి బంధువులను ఏ విధంగా ఆహ్వానిస్తామో అలా అతిథి మర్యాదలతో ఆహ్వానించి మర్యాదలు చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం రాత్రి దుమ్ముగూడెం మండలం బొజ్జిగుప్ప గ్రామాన్నిఅయన సందర్శించారు. పర్యాటకులకు అతిథి మర్యాదలుగా ఆహ్వానించి వారికి అందించే గిరిజన వంటకాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి తెప్పోత్సవం ఉత్తర ద్వార దర్శనానికి వచ్చే భక్తులు తప్పనిసరిగా బుజ్జి గొప్ప గ్రామాన్ని సందర్శిస్తారని వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా గ్రామానికి రాగానే గిరిజన సంప్రదాయ ప్రకారం ఆహ్వానించి రాచ మర్యాదలు చేయాలని, మన కల్చర్‌కు సంబంధించిన పాతకాలపు గృహాలు, గిరిజన సాంప్రదాయ నృత్యాలు, పడవ ప్రయాణం పాతకాలం నాటి గిరిజనుల ఆర్చరీ కార్యక్రమాలు తప్పనిసరిగా వారికి కనువిందు కలిగేలా ప్రదర్శించాలని అన్నారు. వచ్చే పర్యాటకులకు మాత్రం తప్పనిసరిగా ఊరంతా కలిసి ఆహ్వానం పలకాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అశోక్ కుమార్, ఆర్ ఐ వెంకటేశ్వర్లు, ఏపీఎంలు హేమంత్ని, కిషోర్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- దుమ్ముగూడెం ఎస్ఐ గణేష్



**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దుమ్ముగూడెం ఎస్సై గణేష్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పి ఆదేశానుమేరకు ఏ ఎస్ పి భద్రాచలం దుమ్ముగూడెం ఎస్ హెచ్ ఓ ఆదేశాలతో స్థానిక ప్రజలకు సైబర్ నేరాల పట్ల దుమ్ముగూడెం క్రాస్ రోడ్ వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.
ఈ మధ్యకాలంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరిగాయని మీ ప్రమేయం లేని విషయాల్లోనూ మోసగాళ్లు మిమ్మల్ని బురిడీ కొట్టిస్తారని మీ దగ్గర నుంచి డబ్బులు దండుకుంటారని అలాంటిదే డిజిటల్ అరెస్టులు అని ఈ మోసంలో భాగంగా ఒక కొత్త నంబర్ కాల్ లేదా వీడియో కాల్ వస్తుందని తెలిపారు. కాల్ లిఫ్ట్ చేయగానే ప్రభుత్వ పోలీస్ అధికారులమని చెప్పి మీ కుటుంబ సభ్యులు, స్నేహితులు డ్రగ్స్ గానీ గంజాయి గానీ రవాణా చేస్తూ పట్టుబడ్డారని లేదా మీ పేరు మీద డ్రగ్స్ తప్పుడు పాస్ పోర్టులు నిషేధిత వస్తువులు వచ్చినట్టుగా చెప్పి మీరు చట్టపరంగా చిక్కుల్లో పడతారని నమ్మేలా చేస్తారని . తరువాత కేసు డీల్ చేసుకునేందుకే డబ్బులు అడుగుతారని . ఇలాంటి మోసాలకు గురి కావద్దని చట్టాన్ని అమలు చేసే సంస్థలు వీడియో కాల్స్ ద్వారా అరెస్టు చేయవు అని ఈ విషయాన్ని గుర్తించుకోవాలని అవగాహన కల్పించారు. మొబైల్ ఫోన్ లో ఓటిపికాని, బ్యాంక్ ఖాతా నంబర్లు కానీ, ఆధార్ నంబర్ కానీ, పోలీసు వాళ్ళ డిపి తో వచ్చిన కాల్స్ కు కానీ ఎట్టి పరిస్థితుల్లో స్పందించకూడదని వివరించారు ఒకవేళ ఇలాంటి ఏవైనా మీ మొబైల్ ఫోన్ కు వచ్చినచో వెంటనే స్పందించి పోలీస్ శాఖకు లేదా 1930 నెంబర్ కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## దయాకర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన లింగాల



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి తుంబూరి దయాకర్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన లింగాల రవికుమార్ తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయం ఇన్చార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డికి బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షులు లింగాల రవికుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల కష్ట సుఖాలలో పాలుపంచుకుంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న తుంబూరి దయాకర్ రెడ్డిని లింగాల రవికుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

# రైతు నేత జగ్జత్ సింగ్ దలైవాల్ ప్రాణాలు కాపాడాలి

- తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రదర్శన





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

కేంద్ర ప్రభుత్వం రైతులకు వ్రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేసి చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు డిమాండ్ చేస్తూ 44 రోజుల నుంచి పంజాబ్ హర్యానా సరిహద్దులో ని ఖనేరీ లో 44 రోజులు నుంచి నిరవధిక నిరహార దీక్ష చేస్తున్న రైతు నేత జగ్జత్ సింగ్ దలైవాల్ ప్రాణాలు కాపాడాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ రావు డిమాండ్ చేశారు. బుధవారం ఖమ్మం అర్బన్ మండలం కొత్తగూడెం లో జరిగిన తెలంగాణ రైతు సంఘం జిల్లా విస్తృత సమావేశం సందర్భంగా గ్రామం లో రైతులు ప్రదర్శన నిర్వహించారు అనంతరం అమరజీవి ఎర్రబోయిన లింగయ్య స్మారక భవనం లో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ అధ్యక్షతన జరిగిన జిల్లా విస్తృత సమావేశంలో సుదర్శన్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులు సమస్యలు పరిష్కారం చేయడం లో నిర్లక్ష్యం చేస్తుంది అన్నారు . నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రం ఉపసంహరించుకోవాలి అని డిమాండ్ చేశారు,గతం లో ఢిల్లీ రైతు ఉద్యమం ప్రభావం తో రద్దుచేసిన మూడు నల్ల చట్టాలను కేంద్ర ప్రభుత్వం దొడ్డి దారిన అమలు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం లపై ఒత్తిడి చేస్తుంది అన్నారు, భూ భారతి ఆర్వో ఆర్ చట్టం 2024 లో భాగంగా సమగ్ర భూ సర్వే చేసి అనుభవం ద్వారా భూ ఆధార్ కార్డు సాగులో ఉన్న ప్రతి రైతుకు ఇవ్వాలని డిమాండ్ చేశారు రాష్ట్ర కమిటీ సభ్యులు నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ, రైతు భరోసా, పంటల బోనస్ సక్రమం గా అమలు కావడం లేదు అని అన్నారు, జిల్లా లో వేలాదిమంది రైతులు బ్యాంకు రుణాలు మాఫీ కాలేదు అన్నారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు కార్యక్రమాలు సమీక్ష, కర్తవ్యాలు వివరిస్తూ ఖమ్మం జిల్లాలో మిర్చి పంట సాగు చేసిన రైతులు తీవ్ర మనోవేదన గురి అవుతున్నారు అని గత సంవత్సరం ప్రారంభం లో మిర్చి క్వింటాళ్ల కు రూ 22000 ఉంటే సీజన్ ముగింపు కి రూ 16000 కి తగ్గి నేటికీ అదే పరిస్థితి నెలకొని క్వింటాలకు 7, 8 వేల రూపాయలు రైతులు నష్టపోతున్నారు అని అన్నారు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు ద్వారా మిర్చి క్వింటాళ్ల కు ఇరవై వేల రూపాయలు ధర నిర్ణయించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. గత 10 రోజులు నుంచి ధాన్యం రైతులు బోనస్ బ్యాంకు ఖాతాలకు జమ కావడం లేదు అన్నారు , సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని కోరారు, రైతు నేత జగ్జత్ సింగ్ దలైవాల్ ప్రాణాలు కాపాడాలని గురు,శుక్ర, శని వారం మూడు రోజులు పాటు జిల్లా వ్యాప్తంగా నిరవధిక నిరహార దీక్ష కు సంఘీభావంగా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండి రమేష్,ఎస్ ఎస్ కె మీరా, వాసిరెడ్డి ప్రసాద్, సహాయ కార్యదర్శులు చింత నిప్పు చలపతిరావు, దుగ్గి కృష్ణ ,బిక్కసాని గంగాధర్, అర్బన్ మండల అధ్యక్షులు ఎర్రబోయిన గోవింద్, కార్యదర్శి కుసుపూడి మధు, గూడూరి ఉమా, ఎర్రబోయిన ఉపేందర్, వెంకన్న, తూళ్లూరు రమేష్, మల్లెంపాటి రామారావు, దొడ్డపనేని కృష్ణార్జున్ రావు, బాణాల శ్రీనివాస రావు, తోట వెంకటరెడ్డి,రావుల రాజబాబు, నల్లమోతు మోహన్ రావు, మల్లెల సన్మధరావు, తోటకూర రాజు, సంక్రాంతి నర్సయ్య, తోటకూర వెంకట నరసయ్య,వజ్జా రామారావు, తమ్మినేని వెంకటయ్య పాల్గొన్నారు.

# ఉద్యమాలతో ఎర్రజెండా పూర్వ వైభవాన్ని తేవాలి

**ఎర్రుపాలెం, కెరటం న్యూస్ ప్రతినిధి**



నిర్భయంగా నిజాలను పలికే కమ్యూనిస్టులకు కష్టాలు తప్పవ ని ఉద్యమాలతో ఎర్రజెండా పూర్వ వైభవాన్ని తీసుకొని వచ్చేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెం రామిశెట్టి పుల్లయ్య భవనం నందు జరిగిన ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ సమావేశాన్ని నల్లమోతు హనుమంతరావు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ...కమ్యూనిస్టులకు ఎర్రజెండాలకు బడా పారిశ్రామిక వేత్తలు వ్యతిరేక%శీ%గా పనిచేస్తారని అన్నారు. విద్య వ్యవస్థ గంధర గోళంలో ఉందని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దుర్మార్గమైన పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు.నాయకులు పార్టీలు మారటం అధికారాలు మారటం తప్ప పరిపాలనలో ఎటువంటి మార్పులు ఉండదని విమర్శించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావుమాట్లాడుతూ... మండలంలో రాజకీయ సమీకరణాలు మారబోతున్నాయని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొంతమంది కాంగ్రెస్ తీర్థం పుచ్చు కోనున్నారని ప్రతిపక్ష పాత్రను సిపిఎం పార్టీ పోషించాలని మండలంలో ఒక బలమైన పార్టీగా ఆవిర్భవించేందుకు కష్టపడి పనిచేయాలని అన్నారు. త్వరలో రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో ఎర్రజెండా ఎగురు వేసే విధంగా కృషి చేయాలని అన్నారు. పోటీ చేయవలసిన పంచాయతీలను ఎంపిక చేసి కొని ఫలితాలు సాధించేందుకు కార్యకర్తలు నిరంతరం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్, మహిళా నాయకురాలు బండి పద్మ, నాయకులు గొల్లపూడి పెద్ద కోటేశ్వరరావు,సగుర్తి సంజీవరావు,ఆంగోతు వెంకటేశ్వర్లు,నల్లమోతు హనుమంతరావు,షేక్ లాల, నాగులవంచ వెంకట్రామయ్య, షేక్ నాగులమీర,పెసరమల్లి ఈమెలమ్మ, కూడెల్లి నాగేశ్వరరావు,గౌర్రాజు రాములు, చిత్తారు కిషోర్,నారాయణరెడ్డి, రాజారావు,అమరయ్య, ప్రతాపరెడ్డి,కన్నెబోయిన శ్రీను, మంత్రియా,రాజు, మందడపు ప్రభాకర్,గోధుమ వెంకటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేయాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రతి వ్యవసాయ క్లస్టర్ పరిధిలో 25 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు
- రైతు బీమా క్లెయిమ్ లు సకాలంలో పూర్తి చేయాలి
- ఎరువుల కొరత ఎక్కడ రాకుండా చర్యలు తీసుకోవాలి
- అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్





ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

జిల్లాలోని రైతుల అభివృద్ధికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయిల్ పామ్ సాగు, రైతు భీమా, ఎరువుల లభ్యత, క్రాప్ బుకింగ్‌పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ప్రతి క్లస్టర్ పరిధిలో రైతు భీమా క్రింద వచ్చిన క్లెయిమ్, ఎల్.ఐ.సి. కు సమర్పించిన క్లెయిమ్, చెల్లింపులు ఆలస్యానికి కారణాలు, వాటిని ఎలా సరి చేస్తారు వంటి పలు అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఇప్పటి వరకు రైతు బీమా క్రింద 420 దరఖాస్తులు వస్తే వ్యవసాయ శాఖ నుంచి 347 దరఖాస్తులు ఎల్.ఐ.సి.కు సమర్పించడం జరిగిందని, 311 రైతు కుటుంబాలకు సహాయం క్లెయిమ్ సొమ్ము అందిందని, 36 పురోగతిలో ఉన్నాయని అన్నారు. జిల్లాలో 73 రైతు బీమా దరఖాస్తులు ఎల్.ఐ.సి.కు సమర్పించకపోవడానికి గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు. వ్యవసాయ అధికారులు సంబంధిత మండలాల తహసిల్దార్‌లతో సమన్వయం చేసుకుంటూ డెత్ సర్టిఫికెట్‌లు త్వరగా మంజూరు అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. రైతు మరణించిన సమయంలో దుఃఖంతో ఉండే రైతు కుటుంబాన్ని కొంత ఆదుకునే ఉద్దేశంతో ప్రభుత్వం రైతు బీమా పథకం అమలు చేస్తుందని, నిర్ణిత సమయంలో రైతులకు తప్పనిసరిగా చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు. వ్యవసాయ అధికారులు మానవీయ దృక్పథంతో పని చేయాలని, రైతులు అందించిన దరఖాస్తులలో ఏవైనా డాక్యుమెంట్ లేకపోతే మనమే వాటిని సమకూర్చే మార్గం తెలియజేయాలని కలెక్టర్ అన్నారు. ప్రతి మండల వ్యవసాయ అధికారి తన పరిధిలో క్లస్టర్‌లలో పెండింగ్ రైతు భీమా దరఖాస్తులపై సమీక్ష నిర్వహించి వచ్చే సమావేశం నాటికి పెండింగ్ ఉండకుండా పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులతో కలిసి పని చేయాలని, రైతులతో సంబంధాలు పెంచుకోవాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు పనితీరు మెరుగుపరిచేందుకు మండల వ్యవసాయ అధికారులు సహకారం అందించాలని అన్నారు. క్రాప్ బుకింగ్ సర్వే పకడ్బందీగా జరిగేలా చూడాలని అన్నారు. రైతులకు ఎక్కడ ఎరువుల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట అధికంగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని, ఎక్కడా ఎరువుల కొరత లేదని, ఎక్కడైనా తప్పుడు ప్రచారాలు వస్తే వెంటనే దానిని ఖండిస్తూ సంబంధిత అధికారులు వివరణ జారీ చేయాలని అన్నారు. జిల్లాలోని పెద్ద రైతులను, స్థానిక నాయకుల ను గుర్తించి వారికి ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కల్పిస్తూ ఆయిల్ పామ్ పంట సాగు జరిగేలా చూడాలని అన్నారు. గత సమావేశంలో ప్రతి క్లస్టర్‌కు 10 ఎకరాల ఆయిల్ పామ్ సాగు డిడి కట్టించాలని లక్ష్యం నిర్దేశించామని, దాని ప్రగతిపై కలెక్టర్ చర్చించారు. ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి తదుపరి సమావేశం నాటికి క్లస్టర్ పరిధిలో నూతనంగా 25 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు జరిగేలా డీడీలు కట్టించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం మిర్చి ధరలు తగ్గిన నేపథ్యంలో ఆ పంట స్థానంలో ఆయిల్ పామ్ సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని, ఆయిల్ పామ్ పంట సాగు వల్ల కలిగే లాభాలను రైతులకు వివరించాలని కలెక్టర్ తెలిపారు. మన జిల్లాలో చేపట్టిన క్రాప్ బుకింగ్, రైతు బీమా, ఆయిల్ పామ్ పంట సాగు బుకింగ్ పక్కాగా జరగాలని అన్నారు. జనవరి నెలలో మన జిల్లా వ్యవసాయ శాఖ పనితీరు రాష్ట్రంలోనే మొదటి మూడు స్థానాలలో ఉండే విధంగా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రస్తుత సీజన్‌లో సన్న రకం వడ్లకు బోనస్ విజయవంతంగా అందించేందుకు కృషి చేసిన వ్యవసాయ విస్తరణ అధికారులకు, సిబ్బందికి కలెక్టర్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సీజన్ లో పక్కాగా ధాన్యం కొనుగోలు జరిగిందని ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు రాలేదని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని సిబ్బందిపై ఉన్న నమ్మకంతోనే కొత్త కొత్త కార్యక్రమాలు చేస్తూ రైతుల జీవన పరిస్థితులు మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఈ సమావేశం లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా హార్టికల్చర్ అధికారి ఎం.వి. మధుసూదన్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, హార్టికల్చర్ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపకార వేతనాలు విడుదల చేయాలని ప్రదర్శన



ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్

బుధవారం పీడీఎస్ యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కారేపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి సెంటర్ వరకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ & ఫీ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ప్రదర్శన & మౌనహారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ & ఫీ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని. జిల్లాలో జనరల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని. శిథిలావస్థలో ఉన్న జూనియర్ కళాశాలలు మరియు గురుకుల పాఠశాలలను హాస్టల్స్ గుర్తించి నూతన భవనాలను నిర్మించాలని. గురుకుల పాఠశాలలో సన్న బియ్యం పేరుతో , దొడ్డు బియ్యం పంపిణీ చేయడం వల్ల విద్యార్థులు ఫుడ్ పాయిజన్లకు గురై ప్రాణాలు కోల్పోతున్నారని. గత టీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరించినట్లుగానే, నాటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మోసపూరితమైన హామీలతో గడుపుతున్నారని. ఇచ్చిన హామీలకు పూనుకోకపోగా తిరిగి విద్యార్థులపై నిర్బంధాన్ని ప్రయోగిస్తూ విద్యార్థులను భయాందోళనలకు గురిచేస్తూ కేసులు పెడుతూ అణచివేతతో విద్యార్థి ఉద్యమాలను వెనక్కి కొట్టొచ్చని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పగటి కలలు కంటుందని. తక్షణమే రేవంత్ రెడ్డి విద్యార్థుల పట్ల వ్యవహరిస్తున్న తీరును మార్చుకోవాలని. ప్రజాస్వామ్యాన్ని కాపాడకుండా చేయకుండా ఖూనీ చేస్తున్నారు. స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని శిథిలావస్థలో ఉన్న పాఠశాలలను కళాశాలలను గుర్తించి నూతన భవనాలను నిర్మించాలని. విద్యను మెరుగుపరచాలని. లేనియెడల విద్యార్థి ఉద్యమాలను ఉధృతం చేస్తామని వారు అన్నారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించని పక్షాన పీడీఎస్ యూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలను నిర్మిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ నాయకులు సంపత్, వెంకటేష్, రవి, పవన్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోపా క్యాలెండర్ 2025 ఆవిష్కరణ

- ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ బాలసాని



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ నూతన 2025 క్యాలెండర్ ను స్థానిక శ్రీదేవి నర్సింగ్ హోమ్ లో జిల్లా గోపా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ,ఐఎంఏ రాష్ట్రఉపాధ్యక్షులు బొల్లికొండ శ్రీనివాసరావుతో కలసి 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి గోపా అధ్యక్షులు గుడిద శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో గౌడ హాస్టల్ నిర్మాణం చేపట్టి పేద విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఉండాలని ఆకాంక్షించారు . నూతనంగా ఉద్యోగాలు పొందిన పలువురు గౌడ ఉద్యోగులను ఈ సందర్భంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో గోపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి రామకృష్ణ గౌడ్ , తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు కత్తి నెహ్రుగౌడ్ , మాజీ కార్పొరేటర్ వడ్డెబోయిన నరసింహారావు , డాక్టర్ గోపగాని సురేందర్ గౌడ్ , డాక్టర్ నాగని రాంప్రసాద్ గౌడ్ , డాక్టర్ వినయ్ కుమార్ గౌడ్ , డాక్టర్ మారుతి బాబు గౌడ్ డాక్టర్ లక్ష్మణ్ గౌడ్ , డాక్టర్ పావని గౌడ్ , డాక్టర్ శ్రీదేవి గౌడ్ , ఝాన్సీ , శ్రీనివాసరావు మార్కం లింగయ్య గౌడ్ , సింగం జనార్దన్ గౌడ్ , కప్పల మధు , హుస్సేన్ గౌడ్ , యాదగిరి గౌడ్ , చంద్రమోహన్ గౌడ్ , నాగ కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత, నమ్మకానికి కేరాఫ్... సరయు వారి యష్మిక సీడ్స్



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

నాణ్యత... నమ్మకానికి... అసలైన నిర్వచనం... సరయు మంగళం వారి హైబ్రిడ్ సీడ్స్ యష్మిక విత్తనాలు.. ఉత్తమ దిగుబడులు సాధిస్తుందని ఖమ్మంలోని పివిఆర్ ఏజెన్సీస్ అధినేత... యష్మిక సీడ్స్ ఆథరైజ్డ్ డిస్ట్రిబ్యూటర్ పావురాల ఉపేందర్ అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో ఒకే ఒక్క ఆర్థరైజ్డ్ డీలర్ గా ఉన్న తాను ఈ ఏడాది... మంచి ఫలితాలు ఇస్తున్న యష్మిక హైబ్రిడ్ మిరప విత్తనాలు కావలసినవారు ఖమ్మం గాంధీ చౌక్ లోని పివిఆర్ ఏజెన్సీస్ ను సంప్రదించాలని ఆయన కోరారు. ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం గోవింద్రాల, పాత లింగాల గ్రామాలలో బుధవారం యష్మిక సీడ్స్ వ్యవసాయ క్షేత్ర పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రైతులతో కలిసి రెండు తెలుగు రాష్ట్రాల ఆథరైజ్డ్ డీలర్ పావురాల ఉపేందర్ మాట్లాడుతూ.... ఈ ఏడాది ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న యష్మిక సీడ్స్ ను రైతులు బాగా ఆదరిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం పంట ఉన్న పరిస్థితిని గమనిస్తే... మిగతా హైబ్రిడ్ మిర్చి విత్తనాలకు దీటుగా యష్మిక విత్తనాలు ఉత్తమ ఫలితాలు సాధిస్తుందని ఆయన తెలిపారు. విత్తనాలతో పాటు పురుగు మందులు కూడా లభిస్తాయని ఆయన తెలిపారు.

